**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.11.10.2018.**

# <u>మహిళల మెడలోని గొలుసులు స్నాచింగ్ చేసిన రెండు కేసులలో ఇద్దరు నిందితులకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెంబరు. 192/2013 మరియు 452/2013 సెక్షన్ 382 ఐ.పి.సి. రెండు** కేసులలో నిందితులైన విజయవాడ, పటమటకు చెందిన 1) బత్తుల విష్ణువర్ధన్ యాదవ్(24), 2) పసుపులేటి నాగ వరప్రసాద్(27)లపై ది.11.10.2018న 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితులకు ఒక్కొక్కరికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి కృష్ణాజిల్లా, నూజివీడు మండలం, రవిచర్ల గ్రామానికి చెందిన లావు జలజ విజయవాడలో హాస్టల్‌లో ఉండి సి.ఎ చదువు చుండగా ది.20.03.2013న సాయంత్రం 6 గంటల సమయంలో విజయవాడ, లబ్బీపేటలోని వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళి తిరిగి నడుచుకుంటూ హాస్టల్‌కు వస్తుండగా లబ్బీపేట, బృందావన కాలనిలో నడుచుకుంటు వస్తున్న జలజను పై ఇద్దరు నిందితులు వెనుక నుండి బైక్‌పై వెళ్ళి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కుని పారిపోవడం జరిగింది.

మరోకేసుకు సంబంధించి విజయవాడ, లబ్బీపేట, బృందావన కాలనీకి చెందిన పాతూరి శివకుమారి అను ఆమె ది.25.06.2013న సాయంత్రం 7 గంటలకు కాళేశ్వరరావు మార్కెట్‌కు వెళ్ళి సరుకులు తీసుకుని తిరిగి రాత్రి 8.30 గంటల సమయంలో మురళీపార్చున్ వద్ద ఆటోను దిగి బృందావన కాలనీలో నడుచుకుంటూ ఇంటికి వెళ్ళుచుండగా సిరీస్‌రాజు రోడ్డులోని మున్సిపల్ ఎంప్లాయిస్ క్వార్టర్స్ ఎదురుగా వచ్చు సరికి పై నిందితులు ఇద్దరు వెనుక నుండి బైకుపై వెళ్ళి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కుని పారిపోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ, పటమటకు చెందిన 1) బత్తుల విష్ణువర్ధన్ యాదవ్(24), 2) పసుపులేటి నాగ వరప్రసాద్(27)లను అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ, పటమటకు చెందిన 1) బత్తుల విష్ణువర్ధన్ యాదవ్(24), 2) పసుపులేటి నాగ వరప్రసాద్(27)**ల**పై కేసు నిరూపించ బడటంతో, 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు, ఈ రోజు అనగా ది.11.10.2018న నిందితులకు ఒక్కొక్కరికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, రెండు కేసులలో 10 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---